
థ్రిల్లింగ్ కథ

# పాతికేళ్ళ 'పాత'కం



"వాళ్లు వస్తారంటావా?" అడిగింది రేణుక...చీకటికి భయపడుతూ, దగ్గరగా జరుగుతూ. అసలే దయ్యాలకొండ. హత్యలకు, ఆత్మహత్యలకు పేరు పడ్డ ప్రదేశం. అనుకున్న బండరాయి పట్టు తప్పితే... వంద అడుగుల కిందకు జేరడం ఖాయం!

"వస్తారని నువ్వేగా ఖచ్చితంగా చెప్పావ్" అన్నాను కోపంగా.

"అది కాదు రవీ! అసలే అమావాస్య రోజులు. చలి వేస్తోంది. ఒకవేళ వాళ్లకు భయం వేసి రారేమో" అంది రేణుక జంకుతూ.

"ఒకవేళ వాళ్లు రావడం మానేస్తే దానికి వేరే కారణం ఉంటుంది కానీ. ఈ చలీ, చీకటీ వాళ్లనేమీ చేయవు. నీ మాట విని ఉత్తరాలు రాశాను. ఇక్కడ, ఇంత రాత్రి, ఈ పాడు చలిలో, ఈ నిర్జన ప్రదేశంలో కాపలా కాస్తున్నాం. ఇది నీ ప్రాక్టికల్ జోక్స్‌లో ఒకటేమోనని అనుమానంగా ఉంది నాకు." అన్నాను కసిగా.

రేణుక పగలబడి నవ్వింది. "చిన్నప్పటినుండి చూస్తూన్నాను. నీ మాటతీరు ఏ మాత్రం మారలేదు." అంటూ.

నేనూ చిన్నప్పటినుండీ చూస్తున్నాను. ఆమె ఆ నవ్వు మారలేదు. కల్మషం లేకుండా మనస్సు విప్పి నవ్వినట్టుండేది. ఆ నవ్వు చూసే నేను మనసు పారేసుకున్నాను. అఫ్‌కోర్సు నవ్వు మాత్రమే కాదు, ఆమె అందం చూసి కూడా. మా కాలేజీలో కాలేజీ బ్యూటీగా పేరు తెచ్చుకుంది. అందరూ ఆమె అంటే పడి చచ్చేవాళ్లే. భలే ప్రాక్టికల్ జోక్స్ వేసి అందర్నీ ఏడిపించేది. తన చుట్టూ తిప్పుకునేది. కానీ నేనంటే మాత్రం ప్రత్యేకమైన ప్రేమ ఉంది అనుకునేవాణ్ణి. ఉందా? ... లేదా? ఏమో!

....చూసావుగా! పాతికేళ్ల లో నీ ఫ్రెండ్సందరూ ఎంత మారిపోయారో తెలిసిందిగా! పొద్దున్న ఫంక్షన్‌లో ఒక్కొక్కరినీ పరిచయం చేస్తూ ఉంటే 'అబ్బ, ఎంతటివా డయ్యాడురా వీడు!' అనిపించింది. నేను మాత్రం ఈ ఊళ్లోనే టీచరమ్మగా ఉండిపోయి అలాగే, ఎక్కడ వేసిన గొంగళిలా... ఇలాగే మిగిలిపోయేను. నా తెలివితేటలన్నీ వ్యర్థం అయిపోయాయి." అంది రేణుక అంతలోనే దిగులు పడుతూ.

ఎమ్బీయస్ ప్రసాద్

నిజమే! తను చాలా బ్రైట్ స్టూడెంట్ కూడా. తండ్రి బీదవాడు కావడంతో పైకి చదవలేకపోయింది. ఉద్యోగంలో చేరిపోయింది. ఈ పాటికి పిల్లా, పాపాతో సుఖంగా ఉంటుందనుకున్నాను. కానీ పెళ్లి చేసుకోలేదట! నిన్న ఈ ఊరొచ్చి కలిసినప్పుడే తెలిసింది. ఓల్డ్‌బాయ్స్ మీట్‌కి తనే సెక్రటరీ. అందరి అడ్రసులూ వెతికిపట్టుకుని మరీ ఉత్తరాలు రాసింది. నన్ను ఒకరోజు ముందే రమ్మన్నది కూడా. నిన్న వాళ్లింట్లోనే భోజనం. అప్పుడే అడిగాను, "పెళ్లెందుకు చేసుకోలేదు?" అని.

"పూనుకుని చేసేవాళ్లెవరున్నారు? మా నాన్న సంపాదనంతా తాగుడికే సరిపోదు."అని మాట తుంచేసింది.

ఆ మాట అబద్ధమని నాకు తెలుసు. నాకు తెలిసి ముగ్గురు వెంటర పడ్డారు పెళ్లి చేసుకోమని. కట్నం అక్కరలేదు సరికదా, పెళ్లి ఖర్చులు కూడా భరిస్తామన్నారు. కానీ రేణుక ఒప్పుకోలేదు. ఆమె తత్వం ఏమిటో ఎవరికీ అర్థం కాదు. నాతో చాలా ఆప్యాయంగా మాట్లాడేది. కానీ ఫైనలియర్ పరీక్షలకు రెండునెలల ముందు పిక్నిక్‌కు వెళ్లి నప్పటినుంచీ ఆమె ప్రవర్తనలో మార్పు వచ్చేసింది. రఘుని వెంట తిప్పుకునేది. నన్ను నిర్లక్ష్యం చేసింది. రఘు కూడా నా ఫ్రెండే. రేణుక లాగానే బీదవాడు కూడా. వాణ్ణే పెళ్లి చేసుకున్నా బాగుండేది. కానీ వాడిని ఏమందో, వాడితో ఏ ప్రాక్టికల్ జోక్ వేసిందో, వాడు ఈ దయ్యాలకొండ మీద నుండే కిందికి ఉరికి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు.

"నీ కారణంగా రఘు చచ్చిపోయాడన్న గిల్టీ కాన్షస్‌యా?" అని అడిగేను కాస్త దురుసుగానే.

"నాకు అదే కారణమయితే, మరి నువ్వెందుకు పెళ్లి చేసుకోలేదు?" అంది సూటిగా.

ఎందుకో నాకూ తెలియదు. రేణుక మీద కలిగిన విరక్తి మొత్తం ఆడజాతి మీదకు ప్రసరించిందేమో! కాలేజీ ప్రేమాయణాలు అంత సీరియస్‌గా మనస్సులో నాటుకుంటాయని నేనూ అనుకోలేదు. కానీ గుండెల్లోంచి రేణుక బొమ్మ చెరిగిపోలేదు. ఆ బొమ్మ మీద పడిన మరకా చెరిగిపోలేదు. పెళ్లంటేనే విముఖత ఏర్పడిపోయింది.

"ఇప్పుడు... నలభైయేళ్లు దాటిపోయాక... పెళ్లేమిటి?" అన్నాను విరక్తిగా నవ్వుతూ.

"ఇప్పటి సంగతి కాదు. ఇన్నాళ్లుగా ఎందుకు చేసుకోలేదని అడుగుతున్నాను." అంది రేణుక రొక్కిస్తూ.

నువ్వే కారణమని డైరక్టుగా చెప్తానని తను ఆశించిందేమో తెలియదు కానీ అంత డైరక్టుగా ప్రస్తావించే ధైర్యం నాకు లేదు. "రఘు అంత దారుణంగా చచ్చిపోవడం నా మీద ప్రభావం చూపించిందేమో" అన్నాను.

"రఘుది ఆత్మహత్యే నంటావా?" అడిగింది రేణుక ఏదో ఆలోచిస్తూ.

నిజానికి రఘు చావు ఒక మిస్టరీగా మిగిలిపోయింది మా కాలేజీ స్టూడెంట్లందరికీ. పరీక్షలు నెల్లాళ్లున్నాయనగా చచ్చిపోయేడు. దయ్యాలకొండ కింద శవం దొరికింది. ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసువాళ్లన్నారు. కారణం మాత్రం ఎవరికీ తట్టలేదు. రేణుక ఏదో అని ఉంటుందనుకున్నాం. చదువు మీద శ్రద్ధ తగ్గి పరీక్షల భయంతో చచ్చిపోయాడని కొందరన్నారు. రాత్రి అక్కడికి తీసుకెళ్లి తోసేయడానికి వాడిలాటి బీదవాడికి శత్రువు లెవరుంటారు?

కానీ తక్కినవాళ్లందరికంటే నాకు కాస్త ఎక్కువ తెలుసు వాడి చావు గురించి. అది ఆరోజు రేణుకతో చెప్పాలనిపించింది.

"పాతికేళ్లుగా నాలో మెదులుతున్న ఓ సందేహం గురించి చెబుతాను విను. మన కాలేజీ ఆఖరిరోజున ఇచ్చిన పార్టీ గుర్తుందా? మగపిల్లలందరూ తాగాం కూడా. నేనూ బాగా తాగాను. ఫస్ట్‌టైము కదా తల తిరిగిపోయింది. కాస్సేపు పోయాక వాంతి వచ్చినట్టనిపిస్తే బాత్‌రూమ్‌కి వెళ్లాను. ఆ పక్కన ఎవరో ఇద్దరు, ముగ్గురు మాట్లాడుకుంటున్నారు, 'మనం ఆ రోజు రాత్రి దయ్యాలకొండ దగ్గర ఉన్న సంగతి ఎవరికీ తెలియదు కదా!' అన్నాడొకడు.

"తెలిస్తే రఘు చావుకు మనమే కారణమని గొడవయ్యుండేది" అన్నాడు మరొకడు.

"అప్పటికి రఘు చచ్చిపోయి వారమయ్యింది. వీళ్లకీ, రఘు చావుకి సంబంధం ఉందన్నమాట ఖచ్చితం. వాళ్లు మన క్లాస్‌మేట్సే అయి ఉండాలి. కానీ తాగి ఉన్నారేమో వాళ్ల గొంతుకలు కూడా గుర్తుపట్టేట్టు లేవు..."

"....మరి నువ్వు ఎవరితోనూ చెప్పలేదా?" అడిగింది రేణుక ఎక్సైట్ అవుతూ.

"ఎవరితో చెప్తాను? ఎవరు నమ్ముతారు? నేను వాళ్లను చూడనేలేదు. నేనూ తాగి ఉన్నాను. సరిగా స్పృహలో లేను. పైగా అది భ్రమ కాదనీ, నిజంగా జరిగిందనీ ఇప్పటిక్కూడా గట్టిగా చెప్పలేను. ఇవాళ కాలేజ్‌కి వెళ్లి వస్తే అవన్నీ గుర్తుకు వచ్చాయి. ఒకవేళ నిజమేనేమో, మన క్లాస్‌మేట్స్ ఎవరైనా ఆ సంఘటనలో ఇన్వాల్వ్ అయ్యేరేమోనన్న అనుమానం పీడిస్తోంది. నిజం దేవుడికే తెలియాలి."

రేణుక కాస్సేపు మౌనంగా ఉంది. "రేపు ఫంక్షన్‌కి చాలామంది వస్తున్నారుగా. వాళ్లని

## పెరిగిన భక్తిరసచిత్రాలు

'అమ్మోరు, దేవి, నాగదేవత, మహాదేవి' చిత్రాల తరువాత చాలామంది దక్షిణాది నిర్మాతలు భక్తిరసచిత్రాల పట్ల ఆసక్తి చూపుతున్నారు. తమిళదర్శకుడు ఆర్.కె.సెల్వమణి తన తరువాతి చిత్రానికి 'దుర్గ' అని పేరు పెట్టారు. ఈ చిత్రంలో మనం చూడబోయే స్పెషల్‌ఎఫెక్ట్స్ కోసం మాత్రమే దాదాపు 40 లక్షలు ఖర్చుచేశారట సెల్వమణి. తెలుగులో ఆయన తీస్తున్న ఈ చిత్రాన్ని తమిళంలోకి 'పొట్టుఅమ్మన్' అనే పేరుతో డబ్ చేస్తున్నారు. హీరోయిన్ ఇంకెవరో కాదు, రోజాయే. చిత్రంలో ఇంకా కె.ఆర్.విజయ, సువలక్ష్మి, ఎం.ఎస్.నారాయణ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. భక్తిసినిమా అంటే సాధారణంగా అందరూ చూస్తారుకదా!


ఎస్.



## ఆ నలుగురిదీ ఒకేమాట!

ఈ చతుష్టయం ఎవరంటే తనికెళ్ల భరణి, ఎం.ఎస్.నారాయణ, మల్లికార్జునరావు, ఎల్.బి.శ్రీరాం. వీళ్లు హాస్యచతుష్టయంగా పేరుపడ్డారు ఇటీవల. వీళ్ల కాంబినేషన్‌తో చిత్రాలుకూడా బాగానే వచ్చాయి. గతంలో హాస్యం కోసం పాత్రలు కథలోకి ప్రవేశిస్తే, ఇప్పుడు హాస్యం కథలో భాగంగా చేరి హాస్యనటులకు డిమాండ్ ఎక్కువైంది. ఆమధ్య బ్రహ్మానందం తనకు నచ్చినవారిని రికమెండ్ చేసి, తక్కినవారు పనికిరారన్నాడని చెప్పుకున్నారు. దాన్ని ఆ తరువాత బ్రహ్మానందం పత్రికల్లో ఖండించాక వాతావరణం చల్లబడింది. ఎటువంటి వివాదాల్లోకి దిగకుండా పదికాలాలపాటు చిత్రాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు ఈ నలుగురూ. ఒకే తాటిమీద నడుస్తున్న వీరి ఐకమత్యం వర్ధిల్లాలని కోరుకుందాం. హాస్యం చాలా అవసరమైన ఈ రోజుల్లో దాన్ని అందించే నటులే కరవైపోతే ఎలా?

ఎన్.



గుర్తుపట్టగలవా?"

నేను నమ్మను. "అప్పుడే గొంతుకలు గుర్తుపట్టలేకపోయాను. పాతికేళ్లు పోయిన తర్వాత ఇన్నాళ్లకి... ఇంపాజిబుల్. ఆ అజ్ఞాత వ్యక్తులు మిస్టర్ ఎక్స్‌లుగానే మిగిలిపోతారు." అన్నారు.

భోజనం ముగించి బయటకు వస్తూ ఉంటే రేణుక అంది. "రవీ, నేను ముగ్గురు మనుష్యుల పేర్లు చెబుతాను. వాళ్ల పేర ఆకాశరామన్న ఉత్తరాలు రాయి "దెయ్యాలకొండ మీద రఘు చచ్చిపోయిన రాత్రి ఏం జరిగిందో నాకు తెలుసు. నాకేం తెలుసో నువ్వు తెలుసుకోవాలంటే ఈ రాత్రి దెయ్యాలకొండకు రా." అని. రేపు ఫంక్షన్ నడుస్తుండగానే వాళ్లకు చేరే ఏర్పాటు నేను చేస్తాను."

"తమాషాగా వుందే! వాళ్ల గురించి నీకు తెలుసా?" అన్నాను ఆశ్చర్యరపడుతూ.

"నీలాగే... సగం..ఒట్టి అనుమానాలే! సాక్ష్యాలు లేవు. నువ్వు ఇప్పుడు అన్నదానితో నా అనుమానం బలపడింది. రఘుది హత్యో, ఆత్మహత్యో, దానికి కారణం ఏమిటో తెలుస్తుంది. అప్పుడే అతని ఆత్మకి శాంతి." అంది రేణుక.

"సరే, పేర్లు చెప్పు."

"సూర్యారావు."

"ఎవరు? కాంట్రాక్టులు చేసి బోల్డంత సంపాదించిన...."

"అవును. అతనే! ఆశ్చర్యం ఏముంది? వాళ్ల నాన్న కూడా కాంట్రాక్టరేగా! అదే బిజినెస్‌లో ఇతనూ పైకి వచ్చాడు. రెండోవాడు చంద్రమోహన్."

"అతనూ డబ్బున్నవాడే! బొంబాయిలో స్టాక్ ఎక్స్ఛేంజి బ్రోకరుగా ఉన్నాట్ట. పొద్దున్న చెబుతున్నాడు. మూడోవాడు?"

"గురునాథ్! ఈనాటి మేటి హీరో గురునాథ్. వాళ్ల నాన్న ఫిలిం డిస్ట్రిబ్యూషన్‌నుండి ప్రొడక్షన్‌లోకి రావడంతో ఇతను చదువు మానేసి సినిమాల్లోకి వచ్చేశాడు. ఇప్పుడు తెరమీద మహా నీతి వాక్యాలు వల్లిస్తున్నాడు."

"నీకెందుకు అంత కసి?"

"నువ్వు ఉత్తరాలు రాయి. నీకే తెలుస్తుంది."

000

రాత్రి పన్నెండు దాటింది. ఎక్కడా ఏ అలికిడీ లేదు. ఆ ముగ్గురికీ దీనితో సంబంధం లేదేమో! అందుకే రాలేదేమో! అసలు నేను విన్నది, ఊహించుకున్నదీ అంతా తప్పేనేమో! ఒట్టి భ్రమేనేమో! మరి రేణుక ఈ ముగ్గురి మీదనే ఎందుకు చెప్పింది? వ్యక్తిగతంగా కక్ష ఏమైనా ఉందా? అడిగితే చెప్తుందా?

ఆమె మొహంలోకి చూసాను. ఆమె నా వైపే తదేకంగా చూస్తోంది. "నువ్వు నన్ను గాఢంగా ప్రేమించావు కదూ! అందుకనే కదూ పెళ్లి మానేసేవ్?" అని అడిగింది.

"అంత తెలిసినదానివి మరి నిన్న రాత్రి మీ ఇంటికి వచ్చినప్పుడు ఆ ప్రశ్న ఎందుకు అడిగేవ్?" అన్నాను చూపులు తప్పించుకుంటూ.

"ఒప్పుకునే ధైర్యం నీకుందా లేదాని తెలుసుకోవడానికి..."

నాకు ఏమనాలో తెలియులేదు. చుట్టూ చూస్తూ, "అమావాస్య. అర్ధరాత్రి. దెయ్యాలకొండ. గొప్ప రొమాంటిక్ ఎట్మాస్ఫియరే!" అన్నాను లేచి నవ్వు తెచ్చుకుంటూ.

రొమాన్స్ హృదయంలో ఉండాలి. వయసు, చోటు, సమయం ఏవీ అడ్డు రావు". అంది నా గుండెల మీద తలవాలుస్తూ.

అనుకోకుండానే ఆమెను కౌగలించుకున్నాను. కొంచెం ఉంటే ముద్దాడేవాణ్ణే. కానీ అంతలోనే ఆమె నన్ను విడిపించుకుంటూ "ప్చ్. రఘు భూతం మన మధ్య అడ్డు వస్తూన్నంతకాలం మనం ఒకటి కాలేం." అంది బాధగా.

వాడి చావు రహస్యం మాట ఎలా ఉన్నా మేం అక్కడే ఏకాంతంగా కాస్సేపు ఉంటే జరగరానిది ఏదైనా జరిగితే నేను జీవితాంతం తల ఎత్తుకోలేని పరిస్థితి వస్తుంది. "పద, పోదాం. వాళ్లెవరికీ దీనితో సంబంధం ఉన్నట్టు లేదు. ఎవరూ రాలేదు. నీ స్కూటర్ అవతలివైపు కదా పెట్టేవు, రా." అంటూ ఆమె చేతిని చేతిలోకి తీసుకొని నడవసాగాను. ఆమె కూడా పైట పూర్తిగా కప్పుకొని సగం నా మీద ఆనుకుని నడవసాగింది.

వంద గజాలు నడిచేమో లేదో, కారు వస్తున్న చప్పుడయ్యింది. వెనక్కి వచ్చి ఓ బండ చాటున నక్కాం. కారు కాస్త ముందుకి వెళ్లి ఆగింది. దానిలోంచి దిగిన ముగ్గురూ ఉత్తరాలు అందుకున్నవాళ్లే! గురునాథ్ నడక చూస్తే బాగా తాగి ఉన్నట్టు తెలుస్తోంది. చుట్టూ చూస్తూ, "ఎవరూ లేర్రా! అంతా హంబక్. ఉట్టినే భయపడి చచ్చారు మీరు.... నే చెబుతునే ఉన్నాను." అంటూ మొదలెట్టాడు.

చంద్రమోహన్ కన్విన్స్ అయినట్టు లేదు. "ఒరే, నువ్వు కాస్త తమాయించు. ఉత్తరం రాసిన వాళ్లు ఇక్కడే ఎక్కడో నక్కి ఉంటారు. నోరు పారేసుకోకు." అంటూ అటూ ఇటూ చూడసాగేడు.

సూర్యారావు "ఉంటే మాత్రం నా కొడుకులు ఏం చేస్తార్రా? ఎప్పుడో పాతికేళ్లనాటి సంగతి. సాక్ష్యాలా? చట్టుబండలా? ఏదైనా ఉంటే ఇన్నాళ్లూ ఊరుకుంటా రనుకుంటున్నావా? ఏదో జోక్‌రా అంటే వినిపించుకోవు." అంటూ చంద్రమోహన్ మీద మండిపడ్డాడు.

జోక్ ఏమిట్రా? మన ముగ్గురికే ఉత్తరాలు రావడమేం? అందులోనూ రఘు పేరు ప్రస్తావించడమేం? ఆవేళ మనం ఇక్కడ ఉన్నామని ఉత్తరం రాసినవాడికి తెలుసు. బ్లాక్‌మెయిల్ చేద్దామంటే ఇన్నాళ్లూ మన అడ్రసులు తెలియవు. ఇవాళ ఫంక్షన్‌లో మనని చూసాడు కాబట్టి మనల్ని పట్టుకోగలిగేడు. వాడెవడో మన క్లాసుమేటే! వాడి ప్లానేమిటో మనం తెలుసుకుని తీరాలి."

"మీ అడ్రసులు తెలియకపోవచ్చు గానీ, నా సంగతి యావదాంధ్రదేశానికి తెలుసు గదరా!ఏమైనా ఉంటే నా దగ్గరకి వచ్చేవాడుగా!" అన్నాడు

గురునాధ్ మొహం చిట్లించి.

"ఆ, వస్తాడురా! మీ గూర్ఖావాడు ఆపేస్తాడు. ఉత్తరం రాస్తే నీ సెక్రటరీ చింపేస్తాడు. కాలేజీ ఓల్డ్‌బాయ్స్ ఫంక్షన్ కాబట్టి నువ్వు చిక్కావు కానీ మాకే దొరకటం లేదు." అంటూ గురునాధ్ వీపు చరిచేడు సూర్యారావు. అతనూ బాగా మందు కొట్టినట్టే ఉన్నాడు.

మీ హాస్యాలు ఆపండిరా! ఓ పావుగంట చూసి పోదాం. మీరు అప్పటిదాకా నోర్మూసుకుని కూచోండి." అంటూ విసుక్కున్నాడు చంద్రమోహన్.

ఇక వాళ్ల మాటల వలన బయటపడేది ఏదీ లేదని తెల్సుకున్నాక నెమ్మదిగా బయటకొచ్చాను. నన్ను చూస్తూనే ముగ్గురూ నివ్వెరపోయారు.

"నువ్వా రవీ! నువ్వేనా మాకు ఉత్తరాలు రాసింది!?" అన్నాడు సూర్యారావు.

"ఎక్కడో బీహార్లో పనిచేస్తున్నావని అన్నావు. అక్కడా ఇదే బ్లాక్‌మెయిలింగ్ పనా?" అన్నాడు గురునాధ్.

"బ్లాక్‌మెయిలింగ్ చేయుదగిన అవసరం ఇక్కడ ఉందని ఒప్పుకున్నట్టేనా?" అడిగాను.

"అప్పుడే ఓ అభిప్రాయానికి వచ్చేయకు, రవీ! నీకసలు మా మీద అనుమానం ఎందుకు వచ్చిందో అది చెప్పి. అసలేం జరిగిందో నేను చెబుతాను." అన్నాడు చంద్రమోహన్.

"రఘు చచ్చిపోయిన రాత్రి మీ ముగ్గురూ దెయ్యాలకొండ మీద కలిసి ఉన్నట్టుగా మీ అంతట మీరు చర్చించుకోవడం నేను విన్నాను."

"ఎప్పుడు?"

"కాలేజ్ ఫంక్షన్ రోజు రాత్రి."

"పాతికేళ్ల క్రితం నాటి మాట. మరి అప్పుడే ఎందుకు అడగలేదు?"

"ప్రశ్నలడగాల్సింది మీరు కాదు. నేను. అసలేం జరిగింది?" అన్నాను కటువుగా.

చంద్రమోహన్ నా వద్దకు వచ్చి చనువుగా భుజం మీద చేయి వేశాడు. ఇంగ్లీషు మాట్లాడడం నేర్పించిన గురువు వాడు నాకు. "రవీ! మై ఫ్రెండ్! జరిగినది మొత్తమంతా చెప్తాను. సహృదయంతో అర్థం చేసుకో. పాతికేళ్ల క్రితం జరిగిన విషయం ఇప్పుడు తలచుకోగానే సిగ్గుగానే ఉంటుంది కానీ చెప్పక తప్పటం లేదు.

"ఓ సారి కాలేజ్ స్టూడెంట్స్ అందరం పిక్నిక్‌కి వెళ్లాం గుర్తుందిగా. మన కాలేజ్ బ్యూటీ రేణుక గుర్తొందా? పొద్దున ఫంక్షన్‌లో హడావుడి అంతా తనదేగా తనంటే మా అందరికీ మా అనే ఏమిటిలే, మనందరం పడి చచ్చేవాళ్లం. యూ ఆర్ నో ఎక్స్‌పెషన్. నువ్వంటే ఇష్టపడుతుందని అనుకునేవాళ్లం కూడా...."

"... రేణుకకీ, దీనికీ సంబంధం ఏమిటి?" అసహనంగా ప్రశ్నించేను.

"అదే చెబుతున్నాను. ఆ పిక్నిక్‌లో రేణుక మాకు ఒంటరిగా దొరికింది. కుర్రతనం, యూ షుడ్ అండర్‌స్టాండ్ దట్...., మేం నలుగురం.... ఒకరి తర్వాత మరొకరం... ఆమెను. రేప్ చేశాం. రవీ, ఐ నో, అది తప్పే! తప్పని ఇప్పుడే కాదు... అప్పుడే తెలుసు.. బట్.."

"ఇక్కడున్న ముగ్గురం. ప్లస్ యువర్ క్లోజ్ ఫ్రెండ్ రఘు." అన్నాడు సూర్యారావు వెక్కిరిస్తున్నట్టు.

"నేను నమ్మను."

"నమ్మకపోతే చావు. రఘుగాడి లాగానే!" అంటూ శపించాడు గురునాధ్.

చంద్రమోహన్ కలగజేసుకున్నాడు. "నువ్వు నమ్మాలి రవీ, ఇటీజ్ ట్రూ. ఆ సంఘటన తర్వాత మేం తప్పు తెలుసుకుని ఊరుకున్నాం కానీ, రఘు మాత్రం సంబాళించుకోలేక పోయాడు. రేణుక వెంటపడి క్షమాపణ అడిగేడు. పెళ్లి చేసుకుంటానని ప్రాధేయపడ్డాడు. కానీ ఆడవాళ్లు అంత సులభంగా క్షమిస్తారా? అందులోనూ అలాటి అత్యాచారాన్ని!? విదిలించి కొట్టేది. వీడేమో సెన్సిటివ్. మాలాగే మర్చిపోయి దాని జోలి కెళ్లకురా అంటే వినేవాడు కాదు. వెళ్లేవాడు. చివాట్లు తిని వచ్చేవాడు."



సూర్యారావు అందుకున్నాడు, "ఆవేళ ఇక్కడ పార్టీ పెట్టుకున్నాం, మేం నలుగురం. మందు కొట్టిన కొద్దీ ఏడవడం మొదలెట్టాడు రఘుగాడు. చివరికి ఏడుస్తూ, 'నేను పాపిని. నాకు విముక్తి లేదు.' అంటూ అరుస్తూ పరిగెట్టుకెళ్లి కొండ మీంచి ఉరికేసాడు. దాంతో మా అందరికీ భయం వేసింది. బిచాణా ఎత్తేసి పారిపోయాం. ఆ రాత్రి మేం ఇక్కడ ఉన్నాం అని తెలిస్తే మా పేరెంట్స్ తంతారేమోనని అనుకుంటూ ఉండగా నువ్వు విన్నావేమో! దాంతో నువ్వేదేదో ఊహించుకున్నావేమో!"

"ఇది నిజంగా నిజమేనా? లేక ఇంకా ఏదైనా దాచిపెడుతున్నారా?"

ఈ ప్రశ్న అడిగింది నేను కాదు... రేణుక. బండచాటు నుండి ఎప్పుడు బయట కొచ్చిందో తెలియదు. వీళ్ల ముగ్గురి పేర్లూ రేణుక కరక్టుగా ఎలా చెప్పగలిగిందో నాకు ఇప్పుడు అర్థమయింది. నేను

## జాకీ లక్ష్యం!

బాలీవుడ్ నటుడు జాకీష్రాఫ్‌ను నేటికీ 'జగ్గూదాదా' అని పిలుస్తూ సాయం అర్థించేవారున్నారు. తన పద్దెనిమిదేళ్ల సినీకెరీర్‌లో అతను సూపర్‌స్టార్ అనిపించుకోనూ లేదు, ఫ్లాప్‌హీరో అని పేరుపడనూలేదు. జాకీ అంటాడు కదా "మొదట్లో నా చిత్రం 'గ్రహాణ్'కు ఫైనాన్సర్‌ను వెతుక్కోవటంతోనే కాలం గడిపాను. ఇప్పుడలాంటి సమస్యల్లేవు. ఓ చిత్రం తీద్దామని తలపెడితే, ఆరునెలలకు ముందుగానే అన్ని ఏర్పాట్లూ చేసుకునివుండాలని తెలుసుకున్నాను. 'స్వామిదాదా' చిత్రంలో నేను శక్తికపూర్‌కు చెంచాగా నటించాను. నన్ను సుభాశ్‌ఘైగారు చూసి హీరోను చేశారు. నాకు 'పరిందా, 1942-ఏ లవ్ స్టోరీ' చిత్రాలకు అవార్డులు లభించాయి. కానీ నేను అవార్డుగా భావించింది వేరేవుంది. అదేమిటంటే పెద్దదర్శకులు, నటులతో కలిసి పనిచేసినప్పుడు మనస్సును ప్రశాంతంగా వుంచుకుని అనేకవిషయాలు నేర్చుకోవడం. ఇవాళ నేనో నిర్మాతగా మారాను కనుక నా నట, జీవితానుభవాలు కొత్త నటులతో పంచుకుంటుంటాను. నా దర్శకులు నానుంచి ఏం కోరుకుంటారో తెలుసుకున్నాను కనుక కొత్తవారికి కొంత మార్గదర్శనం చేయగలననుకుంటున్నాను" అంటున్నాడు జాకీ. బావుంది జాకీ నీ లక్ష్యం!

ఎస్.

నిన్న చెప్పిన సమాచారం వల్ల తన మీద జరిగిన అత్యాచారానికి, రఘు చావుకి సంబంధం ఉందని ఊహించినట్టుంది. రేణుకని చూడగానే ముగ్గురూ స్తంభించిపోయారు. అందరికంటే త్వరగా కోలుకుని అరిచినవాడు గురునాధ్.

ఓహో, నువ్వా బ్లాక్‌మెయిలింగ్‌లో పార్ట్‌నర్‌వేనన్నమాట! మేం పెద్ద పొజిషన్‌లో ఉన్నాం కదా బెదిరించి డబ్బు లాగుదామని చూస్తున్నావేమో!

అదేం కుదరదు. నేను తలుచుకుంటే రఘుగాడిని చేసినట్టే.."

'..గురూ, నువ్వాగు." అంటూ కంగారుగా అరిచేడు చంద్రమోహన్.

రేణుక చంద్రమోహన్ కేసి తిరిగి దండం పెట్టింది. "అతన్ని చెప్పనీ. సత్యం ఏమిటో ఇన్నాళ్ళకైనా బయటపడనీ. రఘు పశ్చాత్తాపంతో నా వెనక్కాల పడడం మాట నిజం. జరిగినదెలాగూ జరిగింది. తప్పు తెలుసుకుని పెళ్లి చేసుకుంటానంటున్నాడు కదాని నేను అతన్ని క్షమించినమాట కూడా నిజం. కానీ ఎంత అణుచుకున్నా కోపం బయటపడుతూండేది. దీని కారణంగానే కదా, నేను అనుకున్న వ్యక్తిని పెళ్లి చేసుకోలేకపోతున్నాననే కసి రేగేది. ఆ దుఃఖంతోనే, ఆ కోపంతోనే ఆవేళ మధ్యాహ్నం రఘుని బాగా తిట్టేను. కానీ ఆ మాత్రానికే ఆత్మహత్య చేసుకుంటాడని అనుకోలేదు. అతని చావు నన్ను దోషిగా నిలబెట్టింది. 'చచ్చి సాధించేడు రఘు. బాధితురాలిని దోషిగా చేసేడు' అనుకుంటూ గడిపేను ఇన్నాళ్లూ. అతను ఆత్మహత్య చేసుకోలేదేమో, ప్రమాదవశాత్తూ జారిపడ్డాడేమో, నేను ఇంతగా ఫీల్ కావలసిన పనిలేదేమోనని ఓ ఆశ అప్పుడప్పుడు కలిగేది. యదార్థం తెలుసుకునేదాకా నాకు మనశ్శాంతి లేదు." అంటూ ఏడవసాగింది రేణుక.

"నువ్వు చేసుకుందామనుకున్నది ఈ రవిగాణ్నేగా! ఇద్దరూ పెళ్లిళ్లు మానేసి కూచున్నారు అమర ప్రేమికుల్లాగా. మంచి సినిమా కథ తయారవుతోంది. కాని ఓ క్రిమినల్ ట్విస్టు ఉండాలి సినిమా హిట్ కావాలంటే. అదేమిటో నేను చెబుతా..." అన్నాడు గురునాథ్.

".. నువ్వు నోర్మూయ్, వాగుబోతు వెధవా!" అంటూ దగ్గరకొస్తున్న చంద్రమోహన్‌ని నెట్టేసి, "భయం ఎందుకురా పిరికినాయాలా! ఉన్న విషయం చెప్పినా వీళ్ల దగ్గర ఏ సాక్ష్యమూ లేదు. వీళ్లు తేరిపార చూడలేని స్టేటస్‌లో ఉన్నాం మనం. రవీ, వీళ్లిద్దరూ చెప్పింది కరక్టేరా! కానీ సగమే కరక్టు. రఘు ఉరకడానికి పరిగెట్టాడు కానీ మధ్యలోనే వెనక్కి వచ్చేశాడు. "భయం వేస్తోందిరా. ఇంతకంటే పోలీసులకు చెబితే మంచిది. మనశ్శాంతి ఉంటుంది. అంటూ కొండ దిగువకు పరిగెట్టబోయాడు. ఇలాటి నెర్వస్ ఫెలోతో ఎప్పటికైనా రిస్కే అనుకున్నాను..."

"... అనుకుని ఏం చేశావ్?" అడిగింది రేణుక వణుకుతూ.

" ఏం చేశానో చేసి చూపిస్తే మీకు బాగా అర్థమవుతుంది." అంటూ వచ్చి రేణుక భుజం పట్టుకున్నాడు గురునాథ్.

"ఒరేయ్, ఏం చేద్దాంరా?" అడిగేడు సూర్యారావు నా దగ్గరకు చేరుతూ.

"నాకో గొప్ప ఐడియా వచ్చిందిరా! రవినీ, రేణుకనూ కలిపి ఆవేళ రఘుగాడిని తోసేసినట్టు తోసేస్తాను. అమరప్రేమికులు పాతికేళ్లపాటు విడిగా ఉండి, కాలేజ్ ఫంక్షన్ రోజున కలిసి పాత స్మృతులను గుర్తుకు తెచ్చుకుని 'మరోచరిత్రలో' లా కొండ చరియ మీద నుండి దూకి ఉమ్మడి ఆత్మహత్య చేసుకున్నారని పేపర్లో న్యూస్ ఇస్తాను. నా క్లాస్‌మెట్స్ జ్ఞాపకార్థం నేను వాళ్ల కథ సినిమాగా తీస్తానని ప్రకటిస్తాను. ఎలా ఉంది ఐడియా? రవి గాడి రోల్ నేను వేస్తాను. రేణుక రోల్ కొత్త హీరోయిన్ కిద్దాం. ప్లేటోనిక్ లవ్ సబ్జక్ట్ బ్రహ్మాండంగా పేలుతోంది. కావాలంటే నువ్వూ ఇన్వెస్ట్ చేయి." అన్నాడు గురునాథ్.

డోంట్ బీ ఏ ఫూల్! దానికి ఈ ఇద్దరినీ చంపాలా?" అన్నాడు చంద్రమోహన్ రేణుకను విడిపించబోతూ.

"మై డియర్ షేర్ బ్రోకర్! దీనికి వచ్చే పబ్లిసిటీ వాల్యూ నీ కెప్పటికీ అర్థం కాదు. రియల్ లైఫ్ ఇన్సిడెంట్ మీద ఆధారపడి తీసిన సినిమాలు ఎప్పుడూ హిట్టే! వీళ్లు బతికుండి సాధించే దేముందిరా! ఇన్నాళ్ల మన గుట్టు వీళ్ల కారణంగా రట్టవడం తప్ప!" అంటూ రేణుకను మళ్లీ పట్టుకోబోయేడు. అప్పటికే రేణుక పట్టు విడిపించుకుని పరిగెట్టింది.

చీకట్లో దారి తెలియక ఆమె కొండ చివరకు పరిగెడుతోందన్న విషయం గ్రహించిన నేను సూర్యారావుని విదిలించుకుని పరిగెట్టాను. అప్పటికే రేణుక కొండ అంచుకు చేరడం, ఆమెను పట్టుకోబోయిన గురునాథ్ తూలి, కొండ మీద నుండి కిందికి పడడం జరిగింది. రేణుక స్థాణువులా నిలబడిపోగా ఏం జరిగిందో గ్రహించిన చంద్రమోహన్ ఒక్క అంగలో కారుని చేరాడు. అతను స్టార్ట్ చేసేలోగానే సూర్యారావు పక్కసీటులోకి చేరాడు.

వాళ్ల కారు కనుమరుగైన ఐదు నిముషాలదాకా రేణుక తేరుకోలేకపోయింది. "ఇక వెళ్దామా, రేణుక?" అన్నాను ఆమె పాదివి పట్టుకుని.

"రేణుక కాదు, శ్రీమతి రేణుకా రవి అను." అందామే నన్ను అల్లుకుపోతూ. ■



## భ్రమల్లో వున్న మమత

**త**నకసలు చిత్రాలు లేకపోయినా తాను టాప్‌లో వున్నాననీ, నంబర్ వన్ హీరోయిన్ అనీ అనుకుంటూంది మమతాకులకర్ణి. మొదటినుంచీ వివాదాల్లో ఇరుక్కునీ, ఎక్స్‌పోజింగ్‌తోటీ పత్రికల్లోకెక్కిన మమతకు తన స్థానం ఏమిటో ఇంకా అర్థం కాలేదని కొందరు నవ్వుకుంటున్నారు. ఆమె ఉద్దేశంలో దర్శకనిర్మాతలు మంచిపాత్రలను తనను ఉద్దేశించే సృష్టించివుంచి పిలిచి మరీ చేయమంటారని. ఇప్పుడు ఏ హీరోయిన్‌కూ అలాంటి పరిస్థితి లేదని పాపం, మమతకు తెలిసినట్లు లేదు. ఇటీవల 'ఆళవందాన్' తమిళచిత్రం-ఇది కమలహాసన్ స్వయంగా నిర్మిస్తూ రవీనాటండన్‌తో కలిసినటిస్తున్న చిత్రం-లో రెండోహీరోయిన్ పాత్ర చేయమని మమతను ఆహ్వానించారట. కానీ తన స్థితి ఏమిటో ఇంకా సరిగ్గా అర్థంకాని మమత ఆ అవకాశాన్ని తిరస్కరించిందట. ఎందుకూ అంటే, కమల్ టాప్‌స్టార్ అయినా ఆయన చిత్రంలో సెకెండ్ హీరోయిన్‌గా చేయడం తనకిష్టం లేదందిట. ఫస్ట్ హీరోయిన్ పాత్రే కావాలందిట. ఏం చెప్పాలి, ఎవరు చెప్పాలి ఆమెకు? ఇంకా కొన్నాళ్లు ఇలాగే వుంటే కనీసం సెకెండ్‌హీరోయిన్ పాత్రలు కూడా మమతకు లభించవు! తెలుసుకుని మేలుకో మమతా!

ఎస్.